క్లుప్తంగా

చింతలరాయుడి సన్నిధిలో బ్రహ్మానంద సరస్వతి స్వామి



ఆలయ విశిష్టతను తెలుసుకుంటున్న పీఠాధిపతి

తాడిపత్రి అర్బన్: హిందూ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకుడు, శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం లోని నైమిశారణ్య పీఠాధిపతి బాల బ్రహ్మానంద సరస్వతీ స్వామి బుధవారం స్థానిక చింతల వెంకటరమణస్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా పీఠాధిపతికి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు బాణా నాగేశ్వర్‌రెడ్డి, కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయంలో స్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేసి స్వామిని దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతికి ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఆలయ విశిష్టతను ప్రధాన అర్చకుడు మురళీస్వామిని అడిగి తెలుసుకున్నారు.

నేటి నుంచి జకినీ మాత జాతర

గుత్తి: పట్టణంలోని ఆర్‌ఎస్ రోడ్డులో వెలిసిన ఆరె కటికల ఆరాధ్య దైవం సునామ జకినీ మాత జాతర గురువారం నుంచి ప్రారంభం కానుంది. జాతరకు దేశం నలుమూలల నుంచి ఆరె కటికలు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారు. భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు, ఆరె కటిక సంఘం సభ్యులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించండి

యల్లనూరు: రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రామచంద్రారెడ్డి వైద్యుడు లోకేష్‌కు సూచించారు. బుధవారం ఆయన స్థానిక ప్రభుత్వాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాన్పుగదులు, రోగుల గదులను పరిశీలించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఆసుపత్రిలో నెలకు ఎన్ని కాన్పులు జరుగుతున్నాయని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

తప్పిన ప్రమాదం

గుత్తి: పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో బుధవారం టిప్పర్‌ను కారు వెనుక నుంచి ఢీ కొన్న ఘటనలో ప్రమాదం తప్పింది. వివరాలు.. గుంతకల్లు వైపు వెళుతున్న టిప్పర్ గాంధీ సర్కిల్ సమీపంలో టిప్పర్ డ్రైవర్ స్పీడ్ బ్రేకర్ వద్ద సడెన్‌గా బ్రేక్ వేయడంతో కారు అదుపు తప్పి టిప్పర్‌ను ఢీ కొంది. ప్రమాదంలో కారు ముందు భాగం దెబ్బతినింది. అయితే కారులో ఉన్న వారు సురక్షితంగా బయట పడ్డారు. సంఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

విస్తృతంగా పనులు కల్పించండి

యల్లనూరు: మండలంలో ఉపాధి హామీ పనులను విస్తృతంగా కల్పించాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి పనులను కల్పించాలన్నారు. కూలీల హాజరు, ఉపాధి రికార్డులు సక్రమంగా పెట్టుకోవాలన్నారు. అమృత్ సరోవర్ కింద రెండు చెరువుల్లో మార్పిలోపు పనులను పూర్తి చేయాలన్నారు. ఏపీఓ షబ్బీర్ బాషా, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కార్యాలయం ప్రారంభం

గుంతకల్లు రూరల్: స్థానిక మస్తాన్ పేటలోని బెర్షబా చర్చి సమీపంలో బుధవారం యునైటెడ్ క్రిష్టియన్ వెల్ఫేర్ ఫోరం నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ప్రెసిడెంట్ దేవదానం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి బిషప్ బూదాల గాబ్రియేల్, దైవజనులు ఆర్ ప్రసాద్, సామెల్, జార్జ్ పాల్ హాజరయ్యారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

పామిడి: పట్టణ పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న మహిమ, సునీల్ దంపతులు బుధవారం పేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. వారు తమ కుమార్తె స్వీటీ బర్త్‌డేను పురస్కరించుకొని స్థానిక కొత్తబస్టాండ్ ఏరియాలోని గుడిసెల్లోని పేద కుటుంబాలకు దుప్పట్లతో పాటు అన్నదానం నిర్వహించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న దృశ్యం

గుంతకల్లుటౌన్: వరల్డ్ రీడ్ అలౌడ్ డే సందర్భంగా ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక చందమామ స్కూల్ విద్యార్థులకు పద్యాలు, వ్యాసాలను బిగ్గరగా చదివే పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేశారు. ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు త్రిస్లా బన్సాలీ, సభ్యులు శాంత, రేణుశ్రీ ఉన్నారు.

ప్రజా సంక్షేమ యాత్రకు విశేష స్పందన

- ఆరో రోజుకు చేరిన యాత్ర
- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి పూలతో స్వాగతం

పెద్దవడుగూరు : తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మండలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ యాత్రకు విశేష స్పందన లభిస్తోంది. బుధవారం రావులుడికి గ్రామం నుంచి ఆరో రోజు పాదయాత్ర ప్రారంభమైంది. దారి పొడవునా వాహనదారులు వాహనాలను ఆపి పాదయాత్రకు సంఘీభావం తెలిపి ఎమ్మెల్యేతో కలిసి అడుగులు వేశారు. చింతలచెరువు గ్రామానికి యాత్ర చేరుకోవడం తో గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. చింతలచెరువు గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తాడిపత్రి నియోజకవర్గంలో 30 ఏళ్ల పాటు జేసీ సోదరులు చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. ప్రజలకు తప్పుడు మాటలు చెప్పి మోసం చేసి దొంగ బస్సులు, లారీలు కొనుగోలు చేసి తిప్పుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చాక ఇలాంటి దుర్మార్గులకు తగ్గిన బుద్ధి చెబుతున్నారన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో జేసీ సోదరులు 30 ఏళ్ల అరాచక పాలన సాగించారన్నారు. ఎవరైనా పంటకు సాగు కావాలని వారికి దగ్గరకు వెళ్లి నా జేబులో లేవని హేళన చేసి రైతులను



అశేష జనం మధ్య ధర్మవరం ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డితో కలిసి నడుస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

అవమానించి నీచులన్నారు. అనంతరం యాత్ర తెలికి గ్రామానికి సాగింది. తెలికి గ్రామంలో నిర్వహిస్తున్న యాత్రకు ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్‌కుమార్‌యాదవ్ , జెడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి, తాడిమర్రి ఎంపీపీ భువనేశ్వర్‌రెడ్డి సంఘీబావం తెలిపి ఎమ్మెల్యే కలిసి యాత్రలో పాల్గొన్నారు. వీరికి మండల నాయకులు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గూడూరు సూర్యనారాయణ, మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, యువజన విభాగం మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, అనంతపురం పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, చిన్నవడుగూరు మహేశ్వరరెడ్డి, మాజీ జెడ్పీటీసీ చితంబరరెడ్డి, వైస్ ఎంపీపీ హరినాథరెడ్డి, నాయకులు రావులుడికి రంగేశ్వరరెడ్డి, లక్ష్మీరంగారెడ్డి, మద్దిలేటి, బాలశివుడు, సాంబశివుడు, మహేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శేషప్ప, రామకృష్ణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, రాము, పడిగిలప్ప, ప్రకాష్‌రెడ్డి, గుత్తి అనంతపురం సర్పంచ్ మురళీ. ముప్పాలగుత్తి ఆది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



శివరంలో గ్రామ సచివాలయం ప్రారంభించిన ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

గార్లదిన్నె: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. మర్తాడులో ఉపాధి హామీ కింద రూ.80 లక్షలతో సీసీ రోడ్డు, కృష్ణాపురం నుంచి కమలాపురం వరకు పీఆర్ నిధులు రూ.1.65 కోట్లతో నిర్మించిన తారురోడ్డును వారు ప్రారంభించారు. అనంతరం శివరంలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామ స్వరాజ్యం దిశగా ప్రభుత్వం గ్రామ సచివాలయాల నిర్మాణాలు చేపట్టిందన్నారు. ప్రజల సమస్యలన్నింటికీ సత్వరం పరిష్కారం చూపేలా గ్రామ సచివాలయాలు పని చేస్తున్నాయన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకే వచ్చాయన్నారు. సంక్షేమ పథకాల్లో అవకతవకలు, అక్రమాలకు తావులేకుండా ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలన్నదే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఉద్దేశమన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, అనంతపురము మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి, ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, ఎంపీపీ వెంకట నారాయణ, జెడ్పీటీసీ సంధ్యారాణి, మర్తాడు సర్పంచు వరలక్ష్మి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, పాలిఏకరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ, శివరం సర్పంచు జగన్నాథ్‌రెడ్డి, తహసీల్దార్ ఉషారాణి, ఈఓఆర్డీ వెంకటలక్ష్మి, డీఈ భాస్కర్‌రెడ్డి, ఏఈ భాస్కర్, జేఈ పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగమ్మ ఆలయ వార్షికోత్సవం

గుంతకల్లు రూరల్: తిమ్మాపురం శివారులో వెలసిన చెరువు నాగమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం 19వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నేత, ఆలయ ధర్మకర్త బాబూరావు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈసందర్భంగా దాతల సహకారంతో దాదాపు రూ.11 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆలయ ద్వారాన్ని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతీ రెడ్డితోకలిసి చెరువు నాగమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీటీసీ కదిరప్ప, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌వీఆర్ మోహన్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నక్కా భీమలింగప్ప, కిసాన్‌సెల్ జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ గోవిందు నాయక్ పాల్గొన్నారు.



ఆలయ ద్వారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు

పామిడి: ఓబుళాపురం గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఉదయం గంగపూజ, గోపూజ, గణపతి పూజ, ప్రధాన కలశ స్థాపన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తాదులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

వైభవంగా చెన్నకేశవ స్వామి కల్యాణం

యల్లనూరు: మండలంలోని చింతకాయమంద గ్రామంలో వెలసిన చెన్నకేశవస్వామి, సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఆలయంలో బుధవారం తెల్లవారుజాము నుంచి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం 11 గంటలకు గ్రామపెద్దలు కేశవరెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి వారి సతీమణులతో కలిసి శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. రాత్రి బుగ్గరామలింగేశ్వర నాట్యమండలి వారు సప్త మాంకములు నాటక ప్రదరన ఏర్పాటు చేశారు. రాతిదూలం లాగుడు పోటీలను నిర్వహించగా చింతకాయమంద గ్రామానికి చెందిన దాసరి వెంకటస్వామి కుమారుడు దాసరి మల్లిఖార్జునకు చెందిన వృషభాలు ప్రథమ బహుమతి కింద రూ.2వేలు విజయ భాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్‌ఐ రామకృష్ణ బందోబస్తు నిర్వహించారు.

న్యాయం చేయాలని కార్మికుల వినతి

గుంతకల్లు: స్టీమ్ ఇంజిన్ (బొగ్గు రైలింజిన్)లో కాంట్రాక్ట్ కార్మికులుగా కొనసాగిన తమకు తమ నాయ్యం చేయాలని అధికారుల వద్ద మొర పెట్టుకున్నారు. కాంట్రాక్ట్ కార్మికుల వివరాల మేరకు...1992 మునపు స్టీమ్ ఇంజన్‌కు బొగ్గు రవాణా చేసే పనిని హరిజన సమాఖ్య సమితికి చెందిన చంద్రశేఖర్ అనే కాంట్రాక్టర్ నడిపేవాడు. అతని కింద దాదపు 60 మంది కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులు పని చేశారు. వీరు స్టీమ్ ఇంజన్‌కు బొగ్గు మోయడం, వాటి బుడిదను తొలగించడం చేసేవారు. అయితే 1993లో స్టీమ్ ఇంజిన్ స్థానంలో డీజిల్ రైలింజన్‌లు రావడంతో అవి కనుమరుగయ్యాయి. దీంతో ఈ 60 మంది కాంట్రాక్టు కార్మికులు తమ గ్రూప్–డీ కింద ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోర్టును ఆశ్రయించారు. దాదపు 39 ఏళ్ల తర్వాత కోర్టులో కేసు గెలిచిన వీరు తమ పిల్లలకైనా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్న ఆశతో కోర్టు నుంచి వచ్చిన లిస్టును పరిశీలించగా వారి పేర్లు లేకపోవడంతో ఆందోళన చెందారు. కాగా బుధవారం కోర్టు ఉత్తర్వుల ప్రకారం 60 మంది పేర్ల జాబితాను సీనియర్ డీపీఓ జయశంకర్‌చౌహాన్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న కాంట్రాక్టు కార్మికులు అధికారుల వద్ద మొర పెట్టుకున్నారు. జాబితాలో తమ పేర్లు లేకపోవడం అన్యాయమని వాపోయారు. ఆ సమయంలో పని చేసిన మస్టర్లు, కోర్టుకు వెళ్లిన పత్రాలను అధికారులకు చూపారు. అయితే కాంట్రాక్టర్ చంద్రశేఖర్ తమ పేర్లను ఇవ్వకుండా డబ్బుకు అమ్ముడుపోయి వేరే పేర్లును కోర్టుకు అందజేసినట్లు వారు ఆరోపించారు. 60 మందిలో కేవలం ఐదుగురు పేర్లు మాత్రమే జాబితలో ఉన్నాయని మిలిగిన వారి పరిస్థితి ఏంటిని ప్రశ్నించారు. అధికారులు మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వులు మేరకు తాము విచారణకు వచ్చమని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే కోర్టును ఆశ్రయించాలని సూచించారు.



అధికారులతో మాట్లాడుతున్న కార్మికులు

శుభకార్యం

పామిడి: పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో బుధవారం రామరాజుపల్లి వాసి, వైఎస్సార్‌సీపీ నేత రామశేఖర్‌రెడ్డి సోదరుడు చిన్న కంబగిరిరెడ్డి కుమార్తె వివాహం జరిగింది. ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ వెన్నెపూస గోపాల్‌రెడ్డి, ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, సర్పంచ్ డీసీ ముత్యాల్‌రెడ్డి, ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, చుక్కలూరు వెంకట్రామిరెడ్డి(దేవుడు), బయపరెడ్డి, బోయ సుధాకర్, దాసరి లక్ష్మీనారాయణ, నల్లప్ప, డీలర్ రమణ, మునీంద్ర, దాసరి కృష్ణ, మదన్‌మోహన్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా గ్రామోత్సవం



సాయిబాబా విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బుధవారం బాబా గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. సాయంత్రం బాబా ప్రతిమను బండిపై పెట్టుకొని గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించారు.

భక్తిశ్రద్ధలతో భీష్మ ఏకాదశి



భీష్ముడి చిత్రపటం వద్ద పూజలు చేస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: కసాపురం గ్రామంలో బుధవారం బెస్త సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బెస్త కాలనీలో భీష్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. రెండు నెలల క్రితం బెస్త మధు అనే వ్యక్తి మృతి చెందిన నేపథ్యంలో ఆ కుటుంబానికి వస్తు సామగ్రిని అందజేశారు. బెస్త మనోహర్ తనవంతుగా మృతుడి కుటుంబానికి రూ.2 వేలు అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు ఆదినారాయణ, మండల అధ్యక్షుడు సత్యం, ఉపాధ్యక్షులు పాపాన్న, మనోహర్, విజయ్, పట్టణాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి పునీత్, రామంజులు, శంకర్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

యల్లనూరు: దుగ్గుపల్లి, వెంకటాంపల్లిలో గురువారం సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు భోగాతి విజయ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించాలి

శింగనమల: పదో తరగతి విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని డీఎల్‌డీఓ ఓబులమ్మ సూచించారు. బుధవారం మండలంలోని సీ.బండమీదపల్లి, పెరవలి జడ్పీ హైస్కూల్ , గ్రామ సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. పెరవలిలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఎలా చదువుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. సచివాలయాల్లో రికార్డులను పరిశీలించారు. సిబ్బంది హాజరు, మూమెంట్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. పిల్లలు ఎంత మంది వస్తున్నారని, వారికి భోజనం ఎలా అందిస్తున్నారని ఆరాతీశారు. ఆమె వెంట ఎంపీడీఓ నిర్మలాకుమారి ఉన్నారు.



సీ.బండమీదపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సిబ్బందితో మాట్లాడుతున్న డీఎల్‌డీఓ ఓబులమ్మ

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట

నార్పల: నడిమిదొడ్డి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారాముల దేవాలయంలో బుధవారం సీతారాముల విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరై ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులంతా కలసి మెలసి సీతారాముల దేవాలయం నిర్మించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎంఎస్ ఎంఈ రాష్ట్ర డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ నాగేశ్వరావు, మాజీ సర్పంచు నార్పల స్వాతిలతారెడ్డి పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఆలూరు సాంబశివారెడ్డి

దేవరకొండ అభివృద్ధికి కృషి

బుక్కరాయసముద్రం: దేవరకొండ అభివృద్ధికి కృషి చేస్తామని ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సిద్దరాంపురం రోడ్డు సమీపాన ఉన్న దేవర కొండపై రూ.40 లక్షలతో శంకు చక్రాల నామాలు ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. దేవర కొండ పైకి రూ.4 కోట్లతో సీసీరోడ్డు నిర్మించడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా హైమాస్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరు రమణారెడ్డి, ఈశ్వరరెడ్డి, ఈఓ బాబు, త్రివేణి టాకీస్ ఓనర్ మధు, నాయకులు పూల నారాయణస్వామి, కాలువ నారాయణస్వామి, ముత్యాలశీన తదితరులు పాల్గొన్నారు.

మారెమ్మ గుడికి రూ.50 వేల విరాళం

గార్లదిన్నె: కమలాపురం ఎస్టీకాలనీలో నూతనంగా నిర్మించిన మారెమ్మ గుడికి ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి రూ.50 వేలు ఆర్థిక సాయం చేసినట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేంద్ర, రామచంద్ర తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గడప గడపకూ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చినప్పుడు మారెమ్మ గుడిలో పార్కింగ్ టైల్స్ కోసం ఆర్థిక సాయం అందిస్తానని చెప్పిన ఆయన బుధవారం నగదు అందజేశారన్నారు.

యువకుడి ఆత్మహత్య

తాడిపత్రి: పట్టణంలో బుధవారం రాత్రి ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల మేరకు.. గాంధీ కట్ట వద్ద నివాసం ఉంటున్న గౌతం కుమార్‌జైన్, మధు జైన్ దంపతులకు చెందిన రెండో కుమారుడు అభిషేక్ (20) తండ్రి నిర్వహిస్తున్న ప్లాస్టిక్ సామగ్రి షాపులో తండ్రికి చేదోడుగా ఉండేవాడు. గౌతం కుమార్ జైన్‌కు కాస్త ఆరోగ్యం క్షీణించింది. వ్యాపారలావాదేవీల నిమిత్తం ఏర్పడిన అప్పులు, వ్యాపారం విషయమై రాత్రి ఇంటిలో కుటుంబ సభ్యుల మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలిసింది. ఆ తర్వాత ఇంటిలోని ఓ గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. కాసేపటి తర్వాత ఇంటిలోని వారు ఎంత పిలిచినా గదిలో నుంచి శబ్దం రాకపోవడంతో అనుమానంతో తలుపులు పగులగొట్టారు. అప్పటికే ఉరికి వేలాడుతున్న అభిషేక్‌ను కిందికి దించి, ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.



మృతుడు అభిషేక్

గుంతకల్లులో పారిశుధ్యం మెరుగుపరుస్తాం

గుంతకల్లుటౌన్: పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరిచేందుకు సత్వర చర్యలు చేపడుతామని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. పలు వార్డుల్లో శానిటేషన్ లోపించిందని కౌన్సిల్ మీట్‌లో లేవనెత్తిన కౌన్సిలర్ల వార్డుల్లో కమిషనర్ బుధవారం ఉదయం శానిటేషన్ సిబ్బందితో కలిసి పర్యటించారు. 33వ వార్డులో ఇంటింటా చెత్త సేకరణ, డ్రైనేజీలను ఎన్నిరోజులకోసారి శుభ్రం చేస్తున్నారని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్ వర్కర్లు అదనంగా అవసరమైన ఏరియాలకు పంపుతామని ఆయన తెలియజేశారు. కౌన్సిలర్ విద్యారాణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, శానిటేషన్ సెక్రెటరీలు పాల్గొన్నారు.



33వ వార్డులో శానిటేషన్ నిర్వహణపై ప్రజలను ఆరాతీస్తున్న కమిషనర్ శేషన్న

గుత్తి: పట్టణంలోని కుమ్మర వీధి(14వ వార్డు)లోని మున్సిపల్ పార్క్‌లో బుధవారం మున్సిపల్ అధికారులు, పాలక వర్గం ఆదేశాల మేరకు పారిశుధ్య కార్మికులు పరిశుభ్రత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది పార్క్‌లోని చెత్తా చెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ పీరా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

36,274 మందికి పింఛన్ల పంపిణీ

శింగనమల: నియోజకవర్గంలోని శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, యల్లనూరు మండలాల్లో మొదటి రోజు బుధవారం తెల్లవారుజాము నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభించినట్లు ఎంపీడీఓ నిర్మలాకుమారి తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 43,286 మందికి గాను, 36,274 మందికి పంపిణీ చేశారు. శింగనమల మండలంలో 5,476 మందికి, గార్లదిన్నె 6,478 మందికి, బుక్కరాయసముద్రం 8,717 మందికి, నార్పల 6,481 మందికి, పుట్లూరు 4,582 మందికి, యల్లనూరు మండలంలో 4,540 మందికి పింఛన్ సొమ్ము అందించారు.

పింఛన్ల పంపిణీ పరిశీలన

పుట్లూరు: మండలవ్యాప్తంగా బుధవారం చేపట్టిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీఓ యోగానందరెడ్డి పరిశీలించారు. వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వికలాంగులకు ప్రతి నెలా పింఛన్ల పంపిణీ చేపడుతున్నారా లేదా అన్న విషయాలపై ఆయన క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా 1వ తేదీన పింఛన్లు తమ చేతికి అందుతున్నాయని పింఛన్‌దారులు ఎంపీడీఓ ముందు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ ఆనంద్‌ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



పింఛన్ల పంపిణీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ యోగానందరెడ్డి

గుండెపోటుతో కూలీ మృతి

పుట్లూరు: కడవకల్లు గ్రామంలో మంగళవారం రాత్రి బిహార్‌కు చెందిన కూలీ ఎండీ నురుల్ గుండెపోటుతో మృతి చెందాడు. పలు ప్రైవేట్ కంపెనీలు బిహార్ కూలీలను అరటి గెలల కోత పనులు, లోడింగ్ కోసం వినియోగిస్తున్నారు. ఎస్‌ఎంఆర్ కంపెనీకి కూలీ పనులకు వెళుతున్న ఎండీ నురుల్ గుండెపోటుతో మృతి చెందటంతో తోటి కూలీలు కన్నీటిపర్యంతమయ్యారు. కాగా నెల రోజుల క్రితం బిహార్‌కు చెందిన మరో ఇద్దరు కూలీలు కలుషిత ఆహారం తిని మృతి చెందారు.

పప్పుశనగలో పంటకోత ప్రయోగాలు

శింగనమల: ఆకులేడు రెవెన్యూ గ్రామ పరిధిలో బుధవారం పప్పుశనగ పంటకోత ప్రయోగాలు చేపట్టినట్లు ఏఓ చిన్నమ్మ తెలిపారు. రైతు రామిరెడ్డి పొలంలో 5.99 కేజీలు, హరిష్ రెడ్డి రైతు పొలంలో 3.65 కేజీలు, మహిళ రైతు రాజేశ్వరి పొలంలో 3.51 కేజీలు దిగుబడి వచ్చిందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



పప్పుశనగను తూకం వేస్తున్న సిబ్బంది

వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించండి

యల్లనూరు: వైఎస్సార్‌సీపీ తరపున పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో ఉన్న వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యుడు భోగాతి విజయ ప్రతాప్‌రెడ్డి, యల్లనూరు ఇన్‌చార్జ్ ఆదిరెడ్డి పట్టభద్రులను కోరారు. బుధవారం వెన్నపూసపల్లి గ్రామంలో ఓటర్లను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులను కలిసి ఓట్లను అభ్యర్థించారు.

క్లుప్తంగా

చింతలరాయుడి సన్నిధిలో బ్రహ్మానంద సరస్వతి స్వామి



ఆలయ విశిష్టతను తెలుసుకుంటున్న పీఠాధిపతి

తాడిపత్రి అర్బన్: హిందూ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకుడు, శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలోని నైమిశారణ్య పీఠాధిపతి బాల బ్రహ్మానంద సరస్వతీ స్వామి బుధవారం స్థానిక చింతల వెంకటరమణస్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా పీఠాధిపతికి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు బాణా నాగేశ్వర్‌రెడ్డి, కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయంలో స్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేసి స్వామిని దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతికి ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఆలయ విశిష్టతను ప్రధాన అర్చకుడు మురళీస్వామిని అడిగి తెలుసుకున్నారు.

నేటి నుంచి జకినీ మాత జాతర

గుత్తి: పట్టణంలోని ఆర్‌ఎస్ రోడ్డులో వెలిసిన ఆరె కటికల ఆరాధ్య దైవం సునామ జకినీ మాత జాతర గురువారం నుంచి ప్రారంభం కానుంది. జాతరకు దేశం నలుమూలల నుంచి ఆరె కటికలు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారు. భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు, ఆరె కటిక సంఘం సభ్యులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించండి

యల్లనూరు: రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రామచంద్రారెడ్డి వైద్యుడు లోకేష్‌కు సూచించారు. బుధవారం ఆయన స్థానిక ప్రభుత్వాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాన్పుగదులు, రోగుల గదులను పరిశీలించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఆసుపత్రిలో నెలకు ఎన్ని కాన్పులు జరుగుతున్నాయని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

తప్పిన ప్రమాదం

గుత్తి: పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో బుధవారం టిప్పర్‌ను కారు వెనుక నుంచి ఢీ కొన్న ఘటనలో ప్రమాదం తప్పింది. వివరాలు.. గుంతకల్లు వైపు వెళుతున్న టిప్పర్ గాంధీ సర్కిల్ సమీపంలో టిప్పర్ డ్రైవర్ స్పీడ్ బ్రేకర్ వద్ద సడెన్‌గా బ్రేక్ వేయడంతో కారు అదుపు తప్పి టిప్పర్‌ను ఢీ కొంది. ప్రమాదంలో కారు ముందు భాగం దెబ్బతినింది. అయితే కారులో ఉన్న వారు సురక్షితంగా బయట పడ్డారు. సంఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

విస్తృతంగా పనులు కల్పించండి

యల్లనూరు: మండలంలో ఉపాధి హామీ పనులను విస్తృతంగా కల్పించాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి పనులను కల్పించాలన్నారు. కూలీల హాజరు, ఉపాధి రికార్డులు సక్రమంగా పెట్టుకోవాలన్నారు. అమృత్ సరోవర్ కింద రెండు చెరువుల్లో మార్చిలోపు పనులను పూర్తి చేయాలన్నారు. ఏపీఓ షబ్బీర్ బాషా, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కార్యాలయం ప్రారంభం

గుంతకల్లు రూరల్: స్థానిక మస్తాన్ పేటలోని బెర్షభా చర్చి సమీపంలో బుధవారం యునైటెడ్ క్రిష్టియన్ వెల్ఫేర్ ఫోరం నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ప్రెసిడెంట్ దేవదానం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి బిషప్ బూదాల గాబ్రియేల్, దైవజనులు ఆర్ ప్రసాద్, సామెల్, జార్జ్ పాల్ హాజరయ్యారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

పామిడి: పట్టణ పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న మహిమ, సునీల్ దంపతులు బుధవారం పేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. వారు తమ కుమార్తె స్వీటీ బర్త్‌డేను పురస్కరించుకొని స్థానిక కొత్తబస్టాండ్ ఏరియాలోని గుడిసెల్లోని పేద కుటుంబాలకు దుప్పట్లతో పాటు అన్నదానం నిర్వహించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న దృశ్యం

గుంతకల్లుటౌన్: వరల్డ్ రీడ్ అలౌడ్ డే సందర్భంగా ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక చందమామ స్కూల్ విద్యార్థులకు పద్యాలు, వ్యాసాలను బిగ్గరగా చదివే పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేశారు. ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు త్రిస్లా బన్సాలీ, సభ్యులు శాంత, రేణుశ్రీ ఉన్నారు.

ప్రజా సంక్షేమ యాత్రకు విశేష స్పందన

- ఆరో రోజుకు చేరిన యాత్ర
- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి పూలతో స్వాగతం



అశేష జనం మధ్య ధర్మవరం ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డితో కలిసి నడుస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దవడుగూరు : తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మండలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ యాత్రకు విశేష స్పందన లభిస్తోంది. బుధవారం రావులుడికి గ్రామం నుంచి ఆరో రోజు పాదయాత్ర ప్రారంభమైంది. దారి పొడవునా వాహనదారులు వాహనాలను ఆపి పాదయాత్రకు సంఘీభావం తెలిపి ఎమ్మెల్యేతో కలిసి అడుగులు వేశారు. చింతలచెరువు గ్రామానికి యాత్ర చేరుకోవడం తో గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. చింతలచెరువు గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తాడిపత్రి నియోజకవర్గంలో 30 ఏళ్ల పాటు జేసీ సోదరులు చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. ప్రజలకు తప్పుడు మాటలు చెప్పి మోసం చేసి దొంగ బస్సులు, లారీలు కొనుగోలు చేసి తిప్పుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చాక ఇలాంటి దుర్మార్గులకు తగ్గిన బుద్ధి చెబుతున్నారన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో జేసీ సోదరులు 30 ఏళ్ల అరాచక పాలన సాగించారన్నారు. ఎవరైనా పంటకు సాగు కావాలని వారికి దగ్గరకు వెళ్లి నా జేబులో లేవని హేళన చేసి రైతులను అవమానించి నీచులన్నారు. అనంతరం యాత్ర తెలికి గ్రామానికి సాగింది. తెలికి గ్రామంలో నిర్వహిస్తున్న యాత్రకు ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్‌కుమార్‌యాదవ్ , జెడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, తాడిమర్రి ఎంపీపీ భువనేశ్వర్‌రెడ్డి సంఘీబావం తెలిపి ఎమ్మెల్యే కలిసి యాత్రలో పాల్గొన్నారు. వీరికి మండల నాయకులు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గూడూరు సూర్యనారాయణ, మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, యువజన విభాగం మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, అనంతపురం పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, చిన్నవడుగూరు మహేశ్వరరెడ్డి, మాజీ జెడ్పీటీసీ చితంబరరెడ్డి, వైస్ ఎంపీపీ హరినాథరెడ్డి, నాయకులు రావులుడికి రంగేశ్వరరెడ్డి, లక్ష్మీరంగారెడ్డి, మద్దిలేటి, బాలశివుడు, సాంబశివుడు, మహేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శేషప్ప, రామకృష్ణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, రాము, పడిగెలప్ప, ప్రకాష్‌రెడ్డి, గుత్తి అనంతపురం సర్పంచ్ మురళి. ముప్పాలగుత్తి ఆది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



శిరివరంలో గ్రామ సచివాలయం ప్రారంభించిన ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

గార్లదిన్నె: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. మర్తాడులో ఉపాధి హామీ కింద రూ.80 లక్షలతో సీసీ రోడ్డు, కృష్ణాపురం నుంచి కమలాపురం వరకు పీఆర్ నిధులు రూ.1.65 కోట్లతో నిర్మించిన తారురోడ్డును వారు ప్రారంభించారు. అనంతరం శిరివరంలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామ స్వరాజ్యం దిశగా ప్రభుత్వం గ్రామ సచివాలయాల నిర్మాణాలు చేపట్టిందన్నారు. ప్రజల సమస్యలన్నింటికీ సత్వరం పరిష్కారం చూపేలా గ్రామ సచివాలయాలు పని చేస్తున్నాయన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకే వచ్చాయన్నారు. సంక్షేమ పథకాల్లో అవకతవకలు, అక్రమాలకు తావులేకుండా ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలన్నదే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఉద్దేశమన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, అనంతపురము మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి, ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, జెడ్పీటీసీ సంధ్యారాణి, మర్తాడు సర్పంచు వరలక్ష్మి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, పాలిఏకరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ, శిరివరం సర్పంచు జగన్నాథ్‌రెడ్డి, తహసీల్దార్ ఉషారాణి, ఈఓఆర్డీ వెంకటలక్ష్మి, డీఈ భాస్కర్‌రెడ్డి, ఏఈ భాస్కర్, జేఈ పాండు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగమ్మ ఆలయ వార్షికోత్సవం



ఆలయ ద్వారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: తిమ్మాపురం శివారులో వెలసిన చెరువు నాగమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం 19వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నేత, ఆలయ ధర్మకర్త బాబూరావు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈసందర్భంగా దాతల సహకారంతో దాదాపు రూ.11 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆలయ ద్వారాన్ని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతీరెడ్డితోకలిసి చెరువు నాగమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీటీసీ కదిరప్ప, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌వీఆర్ మోహన్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నక్కా భీమలింగప్ప, కిసాన్‌సెల్ జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ గోవిందు నాయక్ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు

పామిడి: ఓబుళాపురం గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఉదయం గంగపూజ, గోపూజ, గణపతి పూజ, ప్రధాన కలశ స్థాపన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తాదులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

వైభవంగా చెన్నకేశవ స్వామి కల్యాణం

యల్లనూరు: మండలంలోని చింతకాయమంద గ్రామంలో వెలసిన చెన్నకేశవస్వామి, సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఆలయంలో బుధవారం తెల్లవారుజాము నుంచి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం 11 గంటలకు గ్రామపెద్దలు కేశవరెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి వారి సతీమణులతో కలిసి శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. రాత్రి బుగ్గరామలింగేశ్వర నాట్యమండలి వారు సప్త మాంకములు నాటక ప్రదరన ఏర్పాటు చేశారు. రాతిదూలం లాగుడు పోటీలను నిర్వహించగా చింతకాయమంద గ్రామానికి చెందిన దాసరి వెంకటస్వామి కుమారుడు దాసరి మల్లిఖార్జునకు చెందిన వృషభాలు ప్రథమ బహుమతి కింద రూ.2వేలు విజయ భాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్‌ఐ రామకృష్ణ బందోబస్తు నిర్వహించారు.

న్యాయం చేయాలని కార్మికుల వినతి



అధికారులతో మాట్లాడుతున్న కార్మికులు

గుంతకల్లు: స్టీమ్ ఇంజిన్ (బొగ్గు రైలింజిన్)లో కాంట్రాక్ట్ కార్మికులుగా కొనసాగిన తమకు తమ నాయ్యం చేయాలని అధికారుల వద్ద మొర పెట్టుకున్నారు. కాంట్రాక్ట్ కార్మికుల వివరాల మేరకు...1992 మునపు స్టీమ్ ఇంజన్‌కు బొగ్గు రవాణా చేసే పనిని హరిజన సమాఖ్య సమితికి చెందిన చంద్రశేఖర్ అనే కాంట్రాక్టర్ నడిపేవాడు. అతని కింద దాదపు 60 మంది కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులు పని చేశారు. వీరు స్టీమ్ ఇంజన్‌కు బొగ్గు మోయడం, వాటి బుడిదను తొలగించడం చేసేవారు. అయితే 1993లో స్టీమ్ ఇంజన్ స్థానంలో డీజిల్ రైలింజన్‌లు రావడంతో అవి కనుమరుగయ్యాయి. దీంతో ఈ 60 మంది కాంట్రాక్టు కార్మికులు తమ గ్రూప్‌–డీ కింద ఉద్యోగ అవకాశలు కలిప్రంచాలని కోర్టును ఆశ్రయించారు. దాదపు 39 ఏళ్ల తర్వాత కోర్టులో కేసు గెలిచిన వీరు తమ పిల్లలకైనా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్న ఆశతో కోర్టు నుంచి వచ్చిన లిస్టును పరిశీలించగా వారి పేర్లు లేకపోవడంతో ఆందోళన చెందారు. కాగా బుధవారం కోర్టు ఉత్తర్వుల ప్రకారం 60 మంది పేర్లు జాబితాను సీనియర్ డీపీఓ జయశంకర్‌చౌహన్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న కాంట్రాక్టు కార్మికులు ఆధికారుల వద్ద మొర పెట్టుకున్నారు. జాబితాలో తమ పేర్లు లేకపోవడం అన్యాయమని వాపోయారు. ఆ సమయంలో పని చేసిన మస్టర్లు, కోర్టుకు వెళ్లిన పత్రాలను అధికారులకు చూపారు. అయితే కాంట్రాక్టర్ చంద్రశేఖర్ తమ పేర్లను ఇవ్వకుండా డబ్బుకు అమ్ముడుపోయి వేరే పేర్లును కోర్టుకు అందజేసినట్లు వారు ఆరోపించారు. 60 మందిలో కేవలం ఐదుగురు పేర్లు మాత్రమే జాబితలో ఉన్నాయని మిలిగిన వారి పరిస్థితి ఏంటిని ప్రశ్నించారు. అధికారులు మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వులు మేరకు తాము విచారణకు వచ్చమని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే కోర్టును ఆశ్రయించాలని సూచించారు.

గుంతకల్లులో పారిశుధ్యం మెరుగుపరుస్తాం



33వ వార్డులో శానిటేషన్ నిర్వహణపై ప్రజలను ఆరాతీస్తున్న కమిషనర్ శేషన్న

గుంతకల్లుటౌన్: పట్టణంలో పారిశుద్యాన్ని మెరుగుపరిచేందుకు సత్వర చర్యలు చేపడుతామని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. పలు వార్డుల్లో శానిటేషన్ లోపించిందని కౌన్సిల్ మీట్‌లో లేవనెత్తిన కౌన్సిలర్ల వార్డుల్లో కమిషనర్ బుధవారం ఉదయం శానిటేషన్ సిబ్బందితో కలిసి పర్యటించారు. 33వ వార్డులో ఇంటింటా చెత్త సేకరణ, డ్రైనేజీలను ఎన్నిరోజులకోసారి శుభ్రం చేస్తున్నారని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్ వర్కర్లు అదనంగా అవసరమైన ఏరియాలకు పంపుతామని ఆయన తెలియజేశారు. కౌన్సిలర్ విద్యారాణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, శానిటేషన్ సెక్రెటరీలు పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలోని కుమ్మర వీధి(14వ వార్డు)లోని మున్సిపల్ పార్క్‌లో బుధవారం మున్సిపల్ అధికారులు, పాలక వర్గం ఆదేశాల మేరకు పారిశుద్య కార్మికులు పరిశుభ్రత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది పార్క్‌లోని చెత్తా చెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ పీరా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

36,274 మందికి పింఛన్ల పంపిణీ



పింఛన్ల పంపిణీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ యోగానందరెడ్డి

శింగనమల: నియోజకవర్గంలోని శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, యల్లనూరు మండలాల్లో మొదటి రోజు బుధవారం తెల్లవారుజాము నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభించినట్లు ఎంపీడీఓ నిర్మలాకుమారి తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 43,286 మందికి గాను, 36,274 మందికి పంపిణీ చేశారు. శింగనమల మండలంలో 5,476 మందికి, గార్లదిన్నె 6,478 మందికి, బుక్కరాయసముద్రం 8,717 మందికి, నార్పల 6,481 మందికి, పుట్లూరు 4,582 మందికి, యల్లనూరు మండలంలో 4,540 మందికి పింఛన్ సొమ్ము అందించారు.

పింఛన్ల పంపిణీ పరిశీలన

పుట్లూరు: మండలవ్యాప్తంగా బుధవారం చేపట్టిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీఓ యోగానందరెడ్డి పరిశీలించారు. వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వికలాంగులకు ప్రతి నెలా పింఛన్ల పంపిణీ చేపడుతున్నారా లేదా అన్న విషయాలపై ఆయన క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా 1వ తేదీన పింఛన్లు తమ చేతికి అందుతున్నాయని పింఛన్‌దారులు ఎంపీడీఓ ముందు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ ఆనంద్‌ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించాలి



సీ.బండమీదపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సిబ్బందితో మాట్లాడుతున్న డీఎల్‌డీఓ ఓబులమ్మ

శింగనమల: పదో తరగతి విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని డీఎల్‌డీఓ ఓబులమ్మ సూచించారు. బుధవారం మండలంలోని సీ.బండమీదపల్లి, పెరవలి జడ్పీ హైస్కూల్ , గ్రామ సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. పెరవలిలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఎలా చదువుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. సచివాలయాల్లో రికార్డులను పరిశీలించారు. సిబ్బంది హాజరు, మూమెంట్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. పిల్లలు ఎంత మంది వస్తున్నారని, వారికి భోజనం ఎలా అందిస్తున్నారని ఆరా తీశారు. ఆమె వెంట ఎంపీడీఓ నిర్మలాకుమారి ఉన్నారు.

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట



విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఆలూరు సాంబశివారెడ్డి

నార్పల: నడిమిదొడ్డి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారాముల దేవాలయంలో బుధవారం సీతారాముల విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరై ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులంతా కలసి మెలసి సీతారాముల దేవాలయం నిర్మించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎంఎస్ ఎంఈ రాష్ట్ర డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ నాగేశ్వరావు, మాజీ సర్పంచు నార్పల స్వాతిలతారెడ్డి పాల్గొన్నారు.

దేవరకొండ అభివృద్ధికి కృషి

బుక్కరాయసముద్రం: దేవరకొండ అభివృద్ధికి కృషి చేస్తామని ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సిద్దరాంపురం రోడ్డు సమీపాన ఉన్న దేవర కొండపై రూ.40 లక్షలతో శంకు చక్రాల నామాలు ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. దేవర కొండ పైకి రూ.4 కోట్లతో సీసీరోడ్డు నిర్మించడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా హైమాస్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరు రమణారెడ్డి, ఈశ్వరరెడ్డి, ఈఓ బాబు, త్రివేణి టాకీస్ ఓనర్ మధు, నాయకులు పూల నారాయణస్వామి, కాలువ నారాయణస్వామి, ముత్యాలశీన తదితరులు పాల్గొన్నారు.

మారెమ్మ గుడికి రూ.50 వేల విరాళం

గార్లదిన్నె: కమలాపురం ఎస్టీకాలనీలో నూతనంగా నిర్మించిన మారెమ్మ గుడికి ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి రూ.50 వేలు ఆర్థిక సాయం చేసినట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేంద్ర, రామచంద్ర తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గడప గడపకూ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చినప్పుడు మారెమ్మ గుడిలో పార్కింగ్ టైల్స్ కోసం ఆర్థిక సాయం అందిస్తానని చెప్పిన ఆయన బుధవారం నగదు అందజేశారన్నారు.

యువకుడి ఆత్మహత్య



మృతుడు అభిషేక్

తాడిపత్రి: పట్టణంలో బుధవారం రాత్రి ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల మేరకు.. గాంధీ కట్ట వద్ద నివాసం ఉంటున్న గౌతం కుమార్‌జైన్, మధు జైన్ దంపతులకు చెందిన రెండో కుమారుడు అభిషేక్ (20) తండ్రి నిర్వహిస్తున్న ప్లాస్టిక్ సామగ్రి షాపులో తండ్రికి చేదోడుగా ఉండేవాడు. గౌతం కుమార్ జైన్‌కు కాస్త ఆరోగ్యం క్షీణించింది. వ్యాపారలావాదేవీల నిమిత్తం ఏర్పడిన అప్పులు, వ్యాపారం విషయమై రాత్రి ఇంటిలో కుటుంబ సభ్యుల మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలిసింది. ఆ తర్వాత ఇంటిలోని ఓ గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. కాసేపటి తర్వాత ఇంటిలోని వారు ఎంత పిలిచినా గదిలో నుంచి శబ్దం రాకపోవడంతో అనుమానంతో తలుపులు పగులగొట్టారు. అప్పటికే ఉరికి వేలాడుతున్న అభిషేక్‌ను కిందికి దించి, ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

గుండెపోటుతో కూలీ మృతి

పుట్లూరు: కడవకల్లు గ్రామంలో మంగళవారం రాత్రి బిహార్‌కు చెందిన కూలీ ఎండీ నురుల్ గుండెపోటుతో మృతి చెందాడు. పలు ప్రైవేట్ కంపెనీలు బిహార్ కూలీలను అరటి గెలల కోత పనులు, లోడింగ్ కోసం వినియోగిస్తున్నారు. ఎస్‌ఎంఆర్ కంపెనీకి కూలీ పనులకు వెళుతున్న ఎండీ నురుల్ గుండెపోటుతో మృతి చెందటంతో తోటి కూలీలు కన్నీటిపర్యంతమయ్యారు. కాగా నెల రోజుల క్రితం బిహార్‌కు చెందిన మరో ఇద్దరు కూలీలు కలుషిత ఆహారం తిని మృతి చెందారు.

పప్పుశనగలో పంటకోత ప్రయోగాలు



పప్పుశనగను తూకం వేస్తున్న సిబ్బంది

శింగనమల: ఆకులేడు రెవెన్యూ గ్రామ పరిధిలో బుధవారం పప్పుశనగ పంటకోత ప్రయోగాలు చేపట్టినట్లు ఏఓ చిన్నమ్మ తెలిపారు. రైతు రామిరెడ్డి పొలంలో 5.99 కేజీలు, హరీష్ రెడ్డి రైతు పొలంలో 3.65 కేజీలు, మహిళ రైతు రాజేశ్వరి పొలంలో 3.51 కేజీలు దిగుబడి వచ్చిందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించండి

యల్లనూరు: వైఎస్సార్‌సీపీ తరపున పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో ఉన్న వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యుడు భోగాతి విజయ ప్రతాప్‌రెడ్డి, యల్లనూరు ఇన్‌చార్జ్ ఆదిరెడ్డి పట్టభద్రులను కోరారు. బుధవారం వెన్నపూసపల్లి గ్రామంలో ఓటర్లను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులను కలిసి ఓట్లను అభ్యర్థించారు.

శుభకార్యం

పామిడి: పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో బుధవారం రామరాజుపల్లి వాసి, వైఎస్సార్‌సీపీ నేత రామశేఖర్‌రెడ్డి సోదరుడు చిన్న కంబగిరిరెడ్డి కుమార్తె వివాహం జరిగింది. ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ వెన్నెపూస గోపాల్‌రెడ్డి, ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, సర్పంచ్ డీసీ ముత్యాల్‌రెడ్డి, ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, చుక్కలూరు వెంకట్రామిరెడ్డి(దేవుడు), బయపరెడ్డి, బోయ సుధాకర్, దాసరి లక్ష్మీనారాయణ, నల్లప్ప, డీలర్ రమణ, మునీంద్ర, దాసరి కృష్ణ, మదన్‌మోహన్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా గ్రామోత్సవం



సాయిబాబా విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బుధవారం బాబా గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. సాయంత్రం బాబా ప్రతిమను బండిపై పెట్టుకొని గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించారు.

భక్తిశ్రద్ధలతో భీష్మ ఏకాదశి



భీష్ముడి చిత్రపటం వద్ద పూజలు చేస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: కసాపురం గ్రామంలో బుధవారం బెస్త సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బెస్త కాలనీలో భీష్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. రెండు నెలల క్రితం బెస్త మధు అనే వ్యక్తి మృతి చెందిన నేపథ్యంలో ఆ కుటుంబానికి వస్తు సామగ్రిని అందజేశారు. బెస్త మనోహర్ తనవంతుగా మృతుడి కుటుంబానికి రూ.2 వేలు అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు ఆదినారాయణ, మండల అధ్యక్షుడు సత్యం, ఉపాధ్యక్షులు పాపాన్న, మనోహర్, విజయ్, పట్టణాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి పునీత్, రామంజులు, శంకర్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

యల్లనూరు: దుగ్గుపల్లి, వెంకటాంపల్లిలో గురువారం సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు భోగాతి విజయ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.